# సమస్యల 'తోరణం'

- కూర్పు: సుధాకర్ అత్తిలి.

1. A మరియు B అను రెండు నీటిని తోడే మోటార్లు ఒక కుండీని వరుసగా 9 గంటలలోను, మరియు 10 గంటలలోను నింపగలవు. C అనే మోటారు 5 గంటలలో కుండీని ఖాళీ చెయ్యగలదు. A మరియు B రెండు గంటలు కుండీని నింపిన అనంతరము C కూడా కుండీని ఖాళీ చెయ్యడం మొదలుపెట్టిన, ఆ కుండీ పూర్తిగా నిండడానికి ఎంత సమయం (ముందు 2 గంటలు కూడా కలిపి) పడుతుంది?


2. ఒక ప్రొఫెసర్ వయస్సు అతని కుమారుని కంటె 24 సంవత్సరములు ఎక్కువ. అతని కుమారుని వయస్సు, అతని మనుమని వయస్సు కంటె 25 సంవత్సరములు ఎక్కువ. ప్రొఫెసర్ వయస్సు మరియు మనుమని వయస్సుల మొత్తం 73 సంవత్సరములు. అయిన ప్రొఫెసర్ వయస్సు ఎంత?

3. క్రింద చూపిన క్రమములో, '?' చిహ్నముతో గుర్తించిన సంఖ్య ఎంత?

   1, 2, ?, 15, 52.5, 210, 945

4. ఓ నాలుగు అంకెల సంఖ్య ఉంది. దానిని 9 చే భాగిస్తే, వేల స్థానములోనున్న అంకె మాయం. మిగిలిన సంఖ్యను 5 చే భాగించగా, వందల స్థానము గల్లంతు. మిగిలిన సంఖ్యను 15 చే భాగించగా పదుల స్థానము అదృశ్యం. ఇక మిగిలినది 5. అయినచో నాలుగు అంకెల సంఖ్య ఎంత?

5. ఒక గుడారం పటములో చూపినట్లు స్థూపముపై శంకువు బోర్లించినట్లున్నది. స్థూపము మరియు శంకువుల వ్యాసము 2.1 మీటర్లు. స్థూపభాగపు ఎత్తు 3 మీటర్లు. శంకు భాగపు ఎత్తు 1.5 మీటర్లు. అయినచో గుడారము నిర్మించడానికి కావలసిన కాన్వాసు గుడ్డ వైశాల్యము ఎంత?




పటము A

సమాధానములు పంపుటకు ఆఖరు తేదీ సెప్టెంబరు 15. మీ సమాధానములు తపాలా ఉత్తరము ద్వారా గాని, ఈ-మెయిలు ద్వారా గాని ఈ క్రింది చిరునామాకు పంపవచ్చు.

Mailing Address: **Editor, Sanghamitra, 12450 Lyric Ct. Saint Louis, MO 63146.**
**e-mail : susri@sanghamitra.org**